

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 25 నవంబర్ 2022 పేజీలు : 04

# జగన్ ప్రభుత్వంలో ప్రజా భాగస్వామ్యం లేదు

- జగన్ వైఫల్యాలపై కొత్త పిసిసి పోరాడాలి
- సహకరించిన అందరికీ ధన్యవాదాలు
- మాజీ పిసిసి అధ్యక్షులు శైలజానాథ్



మాట్లాడుతున్న మాజీ పిసిసి అధ్యక్షులు శైలజానాథ్

**అనంతపునరం సిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజా భాగస్వామ్యం లేదని ఉన్నదంతా ఆ పార్టీ నేతల భాగస్వామ్యమని తాజా మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షునిగా నూతనంగా ఆ పార్టీ అధిష్టానం నియమించిన సందర్భంలో గురువారం ఆయన జిల్లాకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంత క్లిష్ట సమయంలో పిసిసి అధ్యక్షునిగా తాను బాధ్యతలు స్వీకరించారన్నారు. తాను మూడేళ్ల అధ్యక్షునిగాకొనసాగిన కాలంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ధీటుగా జోడో యాత్రను రాష్ట్రంలో విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. జోడో యాత్ర విజయవంతంలో భాగస్వామ్యమైన అనంతపురం, కర్నూలు జిల్లాల నేతలు సంపూర్ణ సహకారం వల్లే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలిగానని ఆయన పేర్కొన్నారు. మూడేళ్లపాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిజేశారు. అదే విధంగా కొత్తగా బాధ్యతలు తీసుకుంటున్న వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ఇదే సందర్భంలో రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్రజాస్వామిక పరిపాలన చేస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలపై కొత్త కమిటీ పోరాటం చేయాలని ఆయన సూచించారు. తాను రాహుల్ గాంధీ అభిమానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దేశ రాష్ట్ర రాజకీయాలు చూశానని, ఎప్పటికైనా సొంత జిల్లాకు, సొంతప్రాంతానికి రావాల్సిందేనన్నారు. ఇకపై నన్ను ఆదరించి ఇంతటి వాడిని చేసిన నా సొంత నియోజకవర్గం శింగనమల సమస్యలపై దృష్టి సారించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. పార్టీ మారబోతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ ఇప్పటికే ఎన్నో వందల సార్లు ఇలాంటి రూమర్స్ వచ్చాయన్నారు. ఎన్నికలకు ఇంకా ఒకటిన్నర సంవత్సరాలు సమయం ఉందని, ఇలాంటి రూమర్స్ ఇకపై కూడా వినాల్సి ఉంటుందని పార్టీ మార్పుపై సమాధానాన్ని దాటవేశారు. ఈ సందర్భంలో డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన బాబా జయంతి వేడుకలు

-సేవలందించిన వారికి ఆర్.జె.రత్నాకర్, శ్రీధర్ రెడ్డి కృతజ్ఞతలు



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ఆర్.జె.రత్నాకర్

**పుట్టపర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త**

భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలు దిగ్విజయంగా ముగిశాయి. ఈ నెల 18వ తేది నుండి 24వ తేది వరకు వారంరోజుల పాటు నిర్విఘ్నంగా బాబా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. గత పదిహేనేళ్ళుగా ఎన్నడూ లేని విధంగా ఈ సారి నూతనోత్తేజంతో భక్తులు పోటెత్తారు. గడచిన మూడేళ్ళుగా కరోనా కారణంగా వేడుకలు సాదాసీదాగా జరిగాయి. సాధారణ స్థితి నెలకొనడంతో హద్దులు, ఆంక్షలు, ఎల్లలు లేని విధంగా సంబరాలు జరుపుకున్నారు. వేణుగోపాల స్వామి రథోత్సవంతో మొదలుకొని అంతర్జాతీయ మహిళాదినోత్సవం, అంతర్జాతీయ సేవా సదస్సులు, సత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ, స్నాతకోత్సవ సంబరాలు, బాబా జయంతి ఉత్సవాలతో పుట్టపర్తి పులకించి...భక్తజనం పరవశించి పోయింది. సుమారు 170కుపైగా దేశాల్లో సాయిభక్తులు జయంతి వేడుకలు జరుపుకున్నారు. కోట్ల మంది భక్తులు ప్రత్యక్షప్రసారాల ద్వారా వేడుకలను వీక్షించారు. సత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ 41వ స్నాతకోత్సవంలో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ పాల్గొని నేటి తరానికి సత్యసాయి విద్య ఆవశ్యకతను చాటి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రులు కిషన్ రెడ్డి, ఆర్.కె.రోజాలు స్టేడియంలో సౌండ్ అండ్‌లేజర్ లైటింగ్‌షో ప్రారంభించారు. 23న సత్యసాయి జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాబా ప్రపంచానికి అందించిన సేవలను కొనియాడారు. 2025లో జరగనున్న శతజయంతి వేడుకలు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, యేడాదిపాటుజరిగేలా చూస్తామన్నారు. ప్రతి రోజూ ప్రపంచ వ్యాప్తంగా సత్యసాయి సంస్థల ద్వారా 10 లక్షల మందికి అన్నదాన నారాయణ సేవలు చేస్తున్నట్లు ప్రకటించింది. గో గ్రీన్ ద్వారా కోటి మొక్కల పెంపకం కోసం శ్రీకారం చుట్టడం జరిగింది.

## సేవకులకు సలాం...

సత్యసాయి మేనేజంగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలు సేవలందించిన ప్రతి ఒక్కరికీ వేరువేరుగా కృతజ్ఞతలు తెలియజేశారు. బాబా జయంతి వేడుకలు దిగ్విజయంగా జరగడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. సామాన్యులు మొదలుకొని ప్రముఖుల వరకు ఈ వేడుకల్లో పాల్గొని తమ సహాయ సహకారాలు అందిచండం జరిగిందన్నారు. ప్రధానంగా సత్యసాయి సేవా సభ్యులు(వాలంటీర్లు), స్వచ్ఛంధంగా అందించిన సేవలు అద్భుతమన్నారు. ప్రతి రోజూ సుమారు 60 వేల మందికి పైగా భక్తులకు అన్న, ఆహార ప్రసాదాలు వండి వడ్డించడం జరిగిందన్నారు. వాలంటీర్లతో సాయి విద్యార్థులు సైతం అహోరాత్రులుశ్రమించి అందించిన సేవలు అమోఘమని, ఆర్.జె.రత్నాకర్ అన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, బాబా జయంతి వేడుకలు విజయవంతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సత్యసాయి ట్రస్ట్ బృందం,మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సేవా సభ్యులు జయంతి వేడుకలు అద్భుతంగా నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాబా జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సహకారం అందించిన శ్రీ సత్యసాయి జిల్లా అధికార యంత్రాంగానికి, పుట్టపర్తి మున్సిపల్, పుడా, రెవెన్యూ, పోలీస్, అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కుల, మతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా వేడుకల్లో పాల్గొని బాబా ఆశీస్సులు పొందారన్నారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సీఎం జగన్ సంకల్పం

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురంసిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త**

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 10, 11 డివిజన్ల పరిధిలో స్థానిక కార్పోరేటర్లు లక్ష్మిదేవి, రామాంజినమ్మలతో కలిసి గురువారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. 10వ డివిజన్‌లో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమాన్ని వివరిస్తూ స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పిస్తూ స్థానికులు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి అవసరమైన అంచనాలను తయారుచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడేళ్ల పాలనలోనే ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేశారన్నారు. వార్డు వాలెంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సంక్షేమ పథకాలతోపాటు పరిపాలన యంత్రాంగాన్ని ప్రజల ముంగిటిలోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి సాధించారన్నారు. కరోనా వంటి విపత్తు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా సంక్షేమంతో సమానంగా అభివృద్ధిని కూడా అందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతపురం నగరంలో సైతం మూడేళ్లపాలనలోనే పెద్ద ఎత్తున రోడ్ల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంలో మాత్రమే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్‌తోపాటు పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

← ఎమ్మెల్యే అనంతతో ఆత్మీయంగా వృద్ధురాలు

# గాంధీ మహాత్మునికి జె.సి ప్రభాకర్‌రెడ్డి వినతి





నల్లదుస్తులు ధరించి నిరసన తెలుపుతున్న జె.సి.

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త**

గాంధీమహాత్మా మేము అభివృద్ధిలో పోటీపడి పట్టణాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే మా ఎమ్మెల్యే గారు మాత్రం గొడవలు, దాడులతో తమతో పోటీకి రమ్మన్నట్లు సవాల్ విసురుతున్నట్లు వుందని ఎక్కడైనా చిన్నపాటి అభివృద్ధి కార్యక్రమం మొదలు పెడితే చాలు వెంటనే దానికి ఏదో ఒక రకంగా అడ్డుపడాలని చూస్తారని అప్పటికీ పనులు ఆపకపోతే మీద పడి దాడులు చేస్తారని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జె.సి అశ్మిత్‌రెడ్డిపై జరిగిన రాళ్లదాడిని నిరసిస్తూ గురువారం జె.సి ప్రభాకర్‌రెడ్డి నల్లదుస్తులు ధరించి స్థానిక గాంధీసర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అండర్‌డ్రైనేజి మరమ్మతులు చేస్తుంటే దానిని ఓర్వలేక అక్కడ పనులు చేస్తున్న కౌన్సిలర్ మీద దాడి చేసి గాయపరిచారన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పనులు చేసుకుని ఇంటికి వెళుతున్న కౌన్సిలర్ షెక్షావలిపై దాడి చేశారన్నారు. అది మరువక ముందే 30వవార్డు కౌన్సిలర్ మల్లికార్జునపై దాడి చేశారన్నారు. అదేవిధంగా కౌన్సిలర్ విజయ్‌కుమార్‌పై దాడి చేయడం జరిగిందన్నారు. ఇటీవల పట్టణ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారన్న ఉద్దేశ్యంతో పెన్నానదిలో నూతన పైపులైన్ వేయించి పట్టణ ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో సొంత ఖర్చులతో పనులు చేస్తుంటే తిరిగి దాడులు మొదలుపెట్టారన్నారు. వీరికి దాడులు చేయడం దాడులు చేసేవారిని ప్రోత్సహించడం అలవాటని, మాకు అభివృద్ధి చేయడమే తెలుసన్నారు. ఏమైనా అంటే 30 ఏళ్ల నుండి అని రాగం అందుకుంటున్నారు ఎమ్మెల్యే గారు మరి ఈ మూడు సంవత్సరాల్లో ప్రజలకు మీరు ఏమి చేశారో చెప్పాలన్నారు. ఇలాంటి అవరోదాలు, ముఠాతగాదాల నుండి ఈ ఎమ్మెల్యే నుండి తాడిపత్రి ప్రజలను కాపాడాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి మహాత్మాగాంధీకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల డీజిల్ దందా....
# ప్రభుత్వానికి కోట్లలో గండి...



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త**

రాయలసీమలో సహజవనరులను యథేచ్ఛగాకొల్లగొట్టి, కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైసీపీ నాయకులు డీజిల్ సరఫరా పేరుతో సరికొత్త దందాకు తెరలేపారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండి పడ్డారు. గురువారం అనంతపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయలసీమలో దొరికే ఇసుక, మట్టిని అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి ఎగుమతి చేయడంలో ఆరితేరిన వైసీపీ నాయకులు నేడు కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున డీజిల్‌ను అక్రమంగా రాయలసీమలో విక్రయిస్తున్నారన్నారు. ప్రతినెలా లక్షల సొమ్మును కాజేస్తూ, పన్నుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల ఆదాయానికి గండికొడుతున్నారన్నారు. ఒక లీటర్ డీజిల్ ఆంధ్రప్రదేశ్ కన్నా కర్ణాటకలో దాదాపు 10 తక్కువగా లభిస్తోందన్నారు. అనంతపురంలో లీటర్ డీజిల్ ధర రూ.99.42 ఉంటే బళ్లారిలో రూ.89.68 ధర ఉందన్నారు. ఒక్క లీటర్ డీజిల్‌పై 9.74 ధర వ్యత్యాసం ఉందన్నారు. ఆర్టిసితో వైసీపీ నాయకులు బినామిలు చేసుకుని డీజిల్ సరఫరా ఒప్పందాలు చాలా విచిత్రంగా ఉన్నాయనిఎద్దేవా చేశారు. రిటైల్ డీజిల్ బంక్ యజమానులకు ఒక్క లీటరుపై రూ.2.15 కమిషన్ వస్తోందన్నారు. కానీ ఆర్టిసికి ఒక్క లీటర్‌కు రూ.2.40 నుంచి 3.30 దాకా ధరను తగ్గించి సరఫరా చేస్తున్నారన్నారు. రాయదుర్గం ఆర్టిసి డిపోకు రూ.97.43 రూపాయలతో సరఫరా చేస్తున్నారన్నారు. ఆర్టిసికి తమ కొచ్చే కమిషన్ కన్నా తక్కువ ధరకు ఎలా సరఫరా చేస్తున్నారని కాలువప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్టిసి డిపోల్లో రోజుకు సుమారు లక్ష లీటర్ల మేర డీజిల్ వినియోగం ఉంటుందన్నారు. రాయలసీమ జిల్లాల్లో దాదాపు 5 లక్షల లీటర్ల దాకా డీజిల్ ఖర్చవుతోందన్నారు. ఈ నేపథ్యంలో 5లక్షల లీటర్లకుగాను ప్రభుత్వానికి వ్యాట్ లేదా లోకల్ సేల్స్ ట్యాక్స్ రూపంలో దాదాపు రూ.కోట్ల ఆదాయం రావాలన్నారు. ఒక్క లీటర్ డీజిల్ ధరపైన 22.25 శాతం లోకల్ ట్యాక్స్ ఉంటుందన్నారు. దీనికి అదనంగా రోడ్ సెస్, స్పెషల్ సేల్స్ ట్యాక్స్‌లనురాష్ట్రప్రభుత్వం వసూలు చేస్తోందన్నారు. ప్రతిరూ.100లోను నికరంగా రూ.పాతిక పైగా పన్ను రూపంలో ప్రభుత్వానికి రావాల్సి ఉందన్నారు. ఈ లెక్కన రూ.5కోట్లకు సుమారు కోటి రూపాయలకుపైగాప్రభుత్వం ప్రతి రోజు నష్టపోతోందన్నారు. నెలకు నికరంగా ప్రభుత్వం రూ.30 కోట్ల ఆదాయాన్ని కోల్పోతోందన్నారు. దొంగ లెక్కల్లో ఆరితేరిన రాయలసీమ వాసి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ దందాపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని కాలవ ప్రశ్నించారు. వైసీపీ నేతలే కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున డీజిల్ దందా సాగిస్తున్నారని ఆరోపించారు. అక్కడి నుంచి తెచ్చిన డీజిల్‌ను ఆర్టిసి, డీజిల్ వినియోగం ఎక్కువ ఉన్న సంస్థలకు అక్రమంగా సరఫరా చేస్తున్నారన్నారు.

రాయదుర్గంలో గురువారం ఆర్టిసి డిపో దగ్గర కర్ణాటక నుంచి వస్తున్న డీజిల్ ట్యాంకర్‌ను అధికారులు పట్టుకుంటే, ఆర్టిసి డిపో మేనేజర్ నోరు మెదపకపోవడం ఏంటని ప్రశ్నించారు. కొన్ని ఆర్టిసి డిపోలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సారథ్యంలోనే కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున డీజిల్ సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అందువల్లే అధికారులు మౌనం వహిస్తున్నారన్నారు. ఇటీవల పెనుకొండలోని ఓ డీజిల్ బంక్‌లో అధికారులు తనిఖీ చేసి ఒక్క నెలలో దాదాపు రూ.22 కోట్ల లావేదేవీలు జరిగినట్లు గుర్తించారన్నారు. సదరు బంక్ నుంచి పుట్టపర్తి, కదిరి, కళ్యాణదుర్గానికి కూడా డీజిల్‌సరఫరా అయినట్లు అధికారులు నిగ్గు తేల్చారన్నారు. ఇంత పెద్ద ఎత్తున డీజిల్ దందా జరుగుతున్నా ప్రనభుత్వంలో ఉన్న పెద్దలు, ముఖ్యంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదని కాలవ నిలదీశారు. రాయలసీమ వ్యాప్తంగా జరుగుతున్న డీజిల్ దందాలో ప్రభుత్వాదాయానికి గండి కొట్టి కోట్లాది రూపాయలు వైసీపీ నాయకులు అక్రమార్జన చేస్తున్నారన్నారు. డీజిల్ దందాలో ఎవరెవరికి ఎంత వాటా ఉందో నిగ్గు తేల్చాల్సిన బాధ్యతప్రభుత్వానికి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, డీజిల్ దందాను కొనాసగిస్తున్న వైసీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# ఎస్‌డబ్ల్యూపిసిలో పురోగతి చూపిస్తాం

- ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను లక్ష్యాలు నిర్దేశించుకొని పూర్తి చేయండి
- నాడు-నేడు పనులు నాణ్యతలో ఏమాత్రం రాజీపడొద్దు - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జెసి దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

వచ్చే వారం రోజులలో 20 వరకు ఎస్‌డబ్ల్యూపిసిల యందు పురోగతి చూపిస్తామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ వివరించారు. గురువారం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ అమరావతి నుండి స్వామిత్వ (గ్రామకంఠం), స్వచ్ఛసంకల్పం, ఉపాధి హామీ పథకం, జలజీవన్‌మిషన్ తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ద్వాఆర సంపూర్ణ పారిశుద్ధ్యం దిశగా పంచాయతీ తీర్మాణాలను ఎస్ఐఆర్‌డబ్ల్యూఎస్ వారు ఆన్‌లైన్‌లో 24 గంటల్లోపుఅప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతుభరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీల నిర్మానాలను దశలవారీగా పురోగతి ఉండేలా లక్ష్యాలను నిర్దేశించుకొని త్వరిగత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న ఇళ్ళ లే ఔట్‌లలో మౌళిక సదుపాయాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టి పూర్తి అయిన ఇళ్ళకు జలజీవన్ మిసన్ నీటి వసతి కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల భాగస్వామ్యం, వేతనాలు, పనులలో పురోగతి సాధించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్, ఎస్ఆర్‌పి ఆర్.గోపాల్ రెడ్డి, డ్వామా పిడి రామాంజినేయులు, పిఆర్ ఇంజనీర్లు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

అలాగే విజయవాడలోని సమగ్ర శిక్ష కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో నాడు-నేడు పనుల పురోగతిపై పాఠశాలల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్‌లు సంయుక్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఇఒ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంరతం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మనబడి నాడు-నేడు పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యతలో ఏమాత్రం రాజీపడరాదని ఆదేశించారు. మనబడి నాడు-నేడులో ఎక్స్పెండీచర్ బుక్ చేయని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిఇఒ మీనాక్షిని ఆదేశించారు. పాఠశాల కమిటీ ఆ పాఠశాలల్లో మరమ్మత్తులకు గురయ్యాయని గుర్తిస్తే ఎస్ఎంఎఫ్ కింద మరమ్మత్తులు చేయించాలని సూచించారు. పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పేదోడి కాసుల పంట తగ్గిపోయింది



**అనంతపురం టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త**

జిల్లాలో వేరుశనగ రైతు ఆవేదన కూతురు పెళ్లీడికొచ్చింది. రెండు తులాల బంగారం కొనాలి రేపు సంవత్సరం పెళ్లి చేయాలి. ఈ సంవత్సరం పండుతుంది అని పేద రైతు కలలు కంటూ వేరుశనగ విత్తి అదునుగా వర్షాలు రాక ఒక సంవత్సరం విచ్చేందుకు అవసరమైన పదులు వర్షం రాక సాగు చేసేందుకు అప్పు చేసి విత్తనాలు తెచ్చుకుని వర్షం రాక విత్తనాలు అమ్ముకున్న సందర్భాలు అనంతపురం జిల్లాలో సర్వసాధారణమైంది. గతంలో రాష్ట్రంలోనే వేరుశనగ సాగు అనంతపురం జిల్లా అదే ప్రథమ స్థానం జిల్లాలో ప్రతి చిన్న సన్నకారు రైతులు కొండ ప్రాంతం అని తేడా లేకుండా ఆ భూములను సాగుకు అనుకూలంగా మార్చుకొని ఆ భూమిలో వర్షాధార పంటగా వేరుశనగలు సాగు చేసుకుని అవిశ్రాంతంగా కష్టపడి శ్రమించి వేరుశెనగ విత్తి అంతో ఇంతో వేరుశనగ పంటతో లాభం పొందేవారు. ఇది పదేళ్ల కిందటి మాట ఇప్పుడు అదునుగా సరైన వర్షాలు రాక చీడపీడలు ఎక్కువై పెట్టుబడి ఎక్కువ వేరుశనగ సాగు అనేది అనంతపురం జిల్లాలో కష్టమైన రైతులు అప్పుల ఊబిలో కూరకపోయారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. కదా అనుకుంటే ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువై వేరుశెనగ పంట దిగుబడే శూన్యమైపోయిందని వర్షాలు ఎక్కువై వేరుశనగ పశుగ్రాసం సైతం పాడైందని రైతులు దిగులు చెందుతున్నారు. జిల్లాలో వేరుశనగ సాగు 10 లక్షల ఎకరాలలో వర్షాగారం కిందే రైతులు సాగు చేసేవారు ఏ ఏటికా ఏడు వర్షాలు రాక వచ్చిన వేరుశనగ పంటకు అనుకూలమైన వంటకాలలో వరుణుడు కరుణించక రైతు తీవ్రంగా నష్టపోతు క్రమక్రమంగా జిల్లాలో దాదాపు 5 లక్షల ఎకరాలలో వేరుశనగ సాగు తగ్గిపోయింది. ఇప్పుడు కేవలం బోర్ల కింద తదితర భూములలో కేవలం ఐదు లక్షల ఎకరాలలో మాత్రమే వేరుశనగను రైతులు సాగు చేస్తున్నారు. గతంలో వేరుశనగ సాగులో గొంగళి పురుగు విజృంబించి వేరుశనగను నాశనం చేస్తున్న సమయంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం గొంగళి పురుగు నివారణకు క్లోరోఫైరిపాస్ అని పిచికారి మందును రైతులకు ఉచితంగా అందించిన వేరుశనగ రైతు అప్పట్లో తీవ్రంగా నష్టపోయిన విషయంజిల్లా వాసులకు తెలిసిందే. ఆ క్లోరో ఫైర్పాస్ మందునే కొంత మంది రైతులు అప్పులు ఊబిలో చిక్కుకుని ఆ క్లోరో ఫైరిఫాస్ మందునే తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జిల్లా వాసులను కలచివేసింది. మళ్లీ రెండోసారి చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడు ఈ జిల్లాలో వేరుశనగ వర్షాభావంతో ఎండిపోతున్న నేపథ్యంలో ఉన్న బోర్ల నుంచి వాగులు వంకలలో ఉండే నీటితో వేరుశనగ పంటను కాపాడటానికి ప్రభుత్వ స్థాయిలో స్పీడ్ గన్‌లు పింక్ కలర్‌లో పైపులు సమకూర్చిన వేరుశనగ పంటను కాపాడలేని పరిస్థితి దాపురించి జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేరుశనగ సాగులో ఘన చరిత్ర కలిగిన అనంతపురం జిల్లాలో వేరుశనగ సాగు ఏటి కా ఏడు విస్తీర్ణంలో సాగు తగ్గిపోతుంది. కనుక ప్రభుత్వం వేరుశనగ సాగుతో చిన్న సన్న కారు రైతులు తమ అరకుర భూములలో వేరుశనగ సాగులో ఎదురవుతున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించి వేరుశనగ సాగులో ఆధునిక పద్ధతులు చీడపీడలు వర్షాధారానికి తట్టుకునే అనువైన వేరుశనగ విత్తనాలను అభివృద్ధి చేసి వేరుశనగ సాగు విస్తీర్ణం మాయం కాకముందే వేలాది ఎకరాలు జిల్లాలో బీడు భూములుగా మారకముందే ప్రభుత్వం ప్రత్యామ్నాయ వర్షాలను అన్వేషించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లాలోని రైతు శ్రేయోభిలాషులు మేధావులు కోరుతున్నారు.

# టిడిపి అధ్యక్షున్ని కలిసిన మాజీ మంత్రి, తనయుడు



చంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు

**అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పరిటాలసునీత, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వచ్చే శాసనసభ ఎన్నికలకు సంబంధించిన కార్యచరణతోపాటు నియోజకవర్గాల పరిస్థితులు కూలంకుషంగా బాబు అడిగి తెలుసుకున్నారు. సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు, గౌరవ సభలు, కార్యకర్తలకు అందుబాటు వంటి అన్ని విషయాల్లో ముందున్నారని, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహణతోపాటు నియోజక వర్గాలలో మరింత కష్టపడి మెజార్టీ పెంచుకోవాలని బాబు సూచించినట్లు తెలిపారు.

02ATP27_02ATP27.qxd 24-11-2022 PM 10:09 Page 1



## అభివృద్ధికి కలసి బాటలు వేద్దాం...ఎంపీపీ




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పవిత్ర,మాట్లాడుతున్న ఎంపీపీ సలహాదారులు



సమావేశంకు హాజరైన సభ్యులు

**డి.హిరేహాళ్ నవంబరు 24 ప్రభాతవార్త :** మన మండలం మన గ్రామాలు వాటి అభివృద్ధికి అందరం కలసి కట్టుగా పార్టీల కతీతంగా బాటలు వేద్దామని ఎంపీపీ మల్లాపురం పవిత్ర పిలుపునిచ్చారు. గురువారం డి.హిరేహాళ్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ భాస్కర్‌బాబు సమన్వయ కర్తగా మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ అజెండా అంశాలపై మండల ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో మండల అభివృద్ధికి అందరు ఐక్యంగా సీగుదామని తెలిపారు. గడప గడప నిధులు రూ.20లక్షలతో పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సామూహిక అభివృద్ధికి ప్రణాళికతో పనులకు శ్రీకారం చడుదామని అప్పుడే మండలం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి మాట్లాడుతూ పాఠశాలల పరిధిలో జరుగుతున్న నాడు-నేడు, గ్రామాల్లో జరిగే సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పథకాలు, పంచాయతీ కార్యాలయాలు, ఆర్‌బీకేలు, పక్కా ఇళ్ళు లాంటి అభివృద్ధి పనులకు ఇసుక తరలింపుకు అధికారులు అనుమతులివ్వాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పనుల ముసుగులో ఎవరైన ఇసుక దందాలకు పాల్పడుతూ కర్నాటక తరలించి విక్రయిండం, స్థానికంగా ప్రైవేటు పనులకు విక్రయించడం లాంటి అక్రమాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా అధికారులు పాలనా పరమైన, చట్ట పరమైన చర్యలు చేట్టాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

**భూరక్షణ పథకం సిదం: డి.టి :** జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్షణ పథకం మొదటి విడతలో మండలంలో 11 గ్రామాలు సిద్ధమని డిప్యూటి తహశిల్దారు బసవకుమార్ సభకు తెలిపారు. మండలంలో మొదటి విడతలో 4943 మంది రైతులకు భూరక్షణ హక్కు పత్రాలు తమ కార్యాలయానికి చేరాయని ప్రభుత్వం నిర్ణయం మేరకు లబ్దిదారు రైతులకు పంపిణీ చేస్తామని చెప్పారు.

**ఫ్యామిలీ ఫజీషియన్ కాన్సెప్ట్:** ఈ పథకంతో సెక్రెటియేట్ పరిధిలోని గ్రామాల ప్రజల వద్దకు వెళ్ళి 14 రకాల రక్త పరీక్షలు, 64 రకాల మందులతో వైద్యం అందిస్తున్నట్లు డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఎంపీహెచ్ఈఓ రాజశేఖర్‌రెడ్డి సభ్యులకు వివరించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండ ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలని సీజనల్ వ్యాధులు బారిన పడిన రోగులను సమీపంలోని ఆసుపత్రులకు పంపాలని సభ్యులను కోరారు. రోగాల బారిన పడిన బాధపడుతున్న వారికి తమ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సకాలంలో మందుల అందించేలా తాము చర్యలు తీసుకుంటామని ఆయన సభ్యులకు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని ఆసుపత్రుల్లో గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నామని, ఆసుపత్రి ప్రసవాలు సంఖ్య పెరిగిందని ఆయన సభకు వివరించారు. మండలంలో మురడి, సోమలాపురం తదితర గ్రామాల్లో తాగునీటి పథకం ట్యాంకుల నిర్మాణంకు రూ.4.40కోట్లు మంజూరయ్యాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరికృష్ణనాయక్ సభ్యులు చెప్పారు. ఆయా శాఖల అధికారులు ఏఓ క్రిష్ణకిషోర్‌రెడ్డి, ఎంఈఓ తిమ్మప్ప, మండల ఏఈ లక్ష్మీనారాయణ, ఎన్ఆర్ఈ జీహెచ్ ఓబులప్ప, వెలుగు శివసెంకర్, పశువైద్యాధికారి అమరేష్ తదితరులు వారి శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి, సేవలు గురించి సభ్యులకు తెలిపారు. మురడి ఎంపీటీసీ గంగాధర, చెర్లోపల్లి ఎంపీటీ మొండి మల్లికార్జున, సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, దొనప్ప, మల్లికార్జున అధికారులను పలు అంశాలపై ప్రశ్నిస్తూ పంచాయతీల పరిధిలో ప్రజలకు అందాల్సిన సేవలు ఎప్పటికప్పుడు అందేలా చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు తెలిపారు. సమావేశంకు వైస్ ఎంపీపీ లింగయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు హాజరయ్యారు.

## జెసి.అస్మిత్‌రెడ్డిపై రాళ్లదాడి పరికిపందల చర్య

### - ఉమామహేశ్వర నాయుడు



ఉమామహేశ్వర నాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త :** తాడిపత్రిలో వైసీపీ రౌడీ మూకలు రాళ్లదాడికి పాల్పడడం హేయమైన చర్య అని కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీకి, చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజాధరణ చూసిఓర్వలేక రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ భౌతిక దాడులకు తెగబడుతోందని ఆరోపించారు. అందులోభాగమే నిన్నటి రోజు తాడిపత్రిలో జెసి అస్మిత్‌రెడ్డిపై వైసీపీ దాడి చేసిందని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని రాబోయే రోజుల్లో వైసీపీ నాయకులకు ప్రజలే తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.

## టీడీపీ కార్యకర్త మృతిపట్ల నివాళులు అర్పించిన టీడీపీ నేత ఉన్నం



నివాళులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త :** కంబదూరు మండలం ఒంటారెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త కరణం తిమ్మప్ప (82) మృతి చెందడంతో విషయం తెలుసుకుని గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, జెల్లిపల్లి శ్రీధర్‌బాబు, చిన్నహనుమంతరాయుడు, మెట్టెమ్ రవి, కెపి నారాయణ, కె.ప్రభాకర్, కరణం తిమ్మయ్య, చిన్నకొండప్ప వెంకటేషులు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం కు విచ్చేసిన పీఠాధిపతులు



ఆశీర్వదిస్తున్న పీఠాధిపతులు

**రాయదుర్గంటౌన్, నవంబర్ 24 (ప్రభాతవార్త) :** మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప స్వగృహం నందు స్వధర్మ వాహిని ప్రచార యాత్రలో భాగంగా విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి, ఉరవకొండ ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ రాజేంద్ర కరిబసవేశ్వర స్వామి ల వారు గురువారం విచ్చేసారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళ శిల్ప, కుటుంబ సభ్యులు స్వామి వార్ల ఆశీర్వాదం పొందారు. అనంతరం స్వాముల వార్లను నమస్కరించి పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో పాటు రాయదుర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని విచ్చేన పెద్దలకు స్వామి వార్లు ఆశీర్వదించారు. ఈ కార్యమ్రంలో ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ గౌని ఉపేంద్రరెడ్డి, పోరాళ్ళు శివ, కుటుంబ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో కూడుకున్న సర్వసభ్య సమావేశం

### - అధికారులను సమస్యలపై నిలదీసిన ప్రజా ప్రతినిధులు
### - సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..



విద్యుత్ అధికారిని ప్రశ్నిస్తున్న సర్పంచు



సమావేశంకు హాజరైన సభ్యులు

**బెలుగుప్ప, నవంబర్ 24 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వ సభ్య సమావేశానికి ఎంపిపి అధ్యక్షత వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. అటు ఖరీఫ్ సీజన్‌లోనమోదు చేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేశామని, 1050 మంది పప్పుశనగ రైతులకు 2021 సంవత్సరంలో అకాల వర్షాలకు పప్పుశనగ దెబ్బతిన్న రైతులకు చెల్లించ లేదని అధికారులకు ప్రజా ప్రతినిధులు తెలియజేశారు. అధికారులు త్వరలో అందిస్తామని ఎంపిపి పెద్దన్న తెలిపారు. మండలంలో బెలుగుప్ప ఎస్సీ కాలనీకి చెందిన మూడు సంవత్సరాల నుంచి ఇండ్ల స్థలాలకు ఇబ్బందిపెడుతున్నారని, తహశీల్దారుకు ఎంపిటిసి ఈశ్వరప్ప తమ సమస్యను నాలుగు సర్వసభ్య సమావేశాల్లో విన్నవించినా కూడా ఇంత వరకు అయింది అన్ని జాతుల వారికి స్థలాలు అందజేశారు. కానీ ఎస్సీలకు మాత్రం అందజేయడం లేదని ఎంపిపికి ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా కరెంటుకు సంబంధించిన 14 గ్రామ రెవెన్యూ పంచాయితీలకు కరెంటు బిల్లులు కట్టాలని పంచాయితీ సర్పంచులకు హుకుం జారీ చేస్తే ఆ సర్పంచులు స్ట్రీట్‌లైట్స్‌కి మీటర్లు ఎలాంటివి లేవని, ఏ విధంగా కట్టాలని అయోమయంలో ఉన్న సర్పంచులు ఏఈని ప్రశ్నించారు. ప్రతి ఒక్క పంచాయితీకి పంచాయితీ స్ట్రీట్‌లైట్స్‌కి మీటర్ ఉంటుందని సమాధానం చెప్పి దాట వేశాడు. ఇళ్లకు సంబంధించిన బిల్లులు రెండున్నర నెలల నుంచి చెల్లించ లేదని అధికారులకు మొరపెట్టుకున్నారు. అనంతరం సాగునీటి సమస్య మనముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జల్‌మిషన్‌ద్వారా మండలానికి 3 కోట్లు మంజూరయ్యాయని, ఆ గ్రాంట్‌ను మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి తీసుకురావడం వల్ల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులన్నీ 2024 సంవత్సరంలో ప్రతి గ్రామంలో జల్ మిషన్ ట్యాప్‌ను బిగిస్తామని తెలిపారు. డ్రిప్ సౌకర్యం కూడా ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం సబ్సిడితో అందిస్తామని ఆ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పుష్పలత, రాష్ట్ర డైరెక్టర్ రామాంజినేయులు, సర్పంచులు రామిరెడ్డి, రమేష్, పురుషోత్తం, పెద్దన్న, ఎం.రోజ, ఎంపిటిసిలు, ప్రభుత్వ అధికారులు ఎంఆర్ఓ ఈశ్వరయ్యశెట్టి, యంపిడిఓ యాదవేంద్ర, ఏపిఎం రామ్మోహన, ఏపీఓ కృష్ణమూర్తి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలకు ఇసుక అనుమతి ఇవ్వండి



ఇసుక లేక ఆగిన భవనం

**బొమ్మనహాళ్, నవంబర్ 24 ప్రబాత వార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుక లేక పనులు ఆగిపోతున్నాయని నేమకల్లు సర్పంచు పరమేశ తెలిపారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. మండలంలో 16 సచివాలయాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఆర్‌బికె, హెల్త్ క్లీనిక్, గోడౌన్, నాడు-నేడు పాఠశాల గదులు, సచివాలయాల భవనాలకు నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇసుక లేక ఆగిపోయాయని పంచాయితీ శాఖ ఇంజినీర్లు ఎస్టిమేషన్ వేసినా రాతపూర్వకమైన పత్రాలు చూపించినా సెబ్ అధికారులు ఇసుకను అనుమతి ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత భవన నిర్మాణాలకు ఇసుక తీసుకోవటానికి అధికారులకు జిల్లా కలెక్టర్ అనుమతులు ఇవ్వాలని వారు కోరారు. ఎద్దుల బండ్లపై ఇసుక తీసుకుని రావాలంటే సుమారు 20 కిలోమీటర్లు అవుతుందని అందుకు ఎద్దుల బండ్ల ఎద్దులు సహకరించడం లేదని, సెబ్ అధికారులను భవన నిర్మాణ పత్రాలు చూపిస్తే ఇసుకను తీసుకెళ్లడానికి అనుమతులు ఇవ్వాలని వారు కోరారు. మండల అధికారులు ఇసుక వాహనాలను నిర్ధారించితే వాటితోనే ఇసుక తీసుకుంటామని వారు కోరారు.

## వైఎస్ఆర్ భీమా తక్షణ ఆర్థిక చేయూత



బాధితురాలకు నగదును అందజేస్తున్న దృశ్యం

**రాయదుర్గం రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని టి.వీరాపురం గ్రామంలో బోయ గంగప్ప (39) మృతి చెందాడు. వైఎస్ఆర్ భీమా తక్షణ సహాయం కింద రూ. 10 వేలను మృతుని భార్య బొమ్మక్కకు అందజేశారు. జెడ్పిటిసి మల్లికార్జున, సర్పంచ్ ఓబుళమ్మ, వైఎస్ఆర్ సిపి నాయకులు జి. మహేష్, ఆంజినేయులు, రామాంజి, ఇ. జుపకాష్, కుర్మారెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యల్లక్కలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్సై యువరాజ్

**శెట్టూరు, నవంబర్ 24 ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవాన్ని ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ పర్బైజ్ డైరెక్టర్ కృష్ణవేణి, ఎస్ఐ యువరాజ్ హాజరు కావడం జరిగింది. ఎటిఎల్ బాషా అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భార్య, భర్తలతోను పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మహిళలపై, బాలికలపై జరిగే హింసలను అరికట్టాలి, చిన్నవయస్సులో పెళ్లి చేయరాదు అనే నినాదాలు చేయించడం జరిగింది. తర్వాత సమావేశం నిర్వహించగా అందులో కృష్ణవేణి మాట్లాడుతూ.. సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గృహ హింస తగ్గించాలి, చిన్నవయస్సులో పెళ్లి చేయరాదు అనే విషయంలో అందరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. ఎస్ఐ యువరాజ్ మాట్లాడుతూ.. సంస్థ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యంచేయడంచాలా మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది ఎస్‌టిఎల్స్, బాలయ్య, రామకృష్ణ, అంకాల్‌కుమార్, కేశవరెడ్డి, సుప్రియ, 1098 చంద్ర, నాగభూషణం, ఓబులేసు, గోపి, రామకృష్ణ, శివ, లక్ష్మన్న, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యుత్‌షాక్‌తో రైతు మృతి



మృతి చెందిన రామాంజినేయులు

**కళ్యాణదుర్గంటౌన్, నవంబర్24 ప్రభాతవార్త :** మండలంలోని పులికల్లు గ్రామంలో విద్యుత్ షాక్‌తో రైతువడ్డే రామాంజినేయులు (48) దుర్మరణం, తనవ్యవసాయ పొలంలో ట్రాన్స్ ఫర్మర్ లో ఎబి స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తీవ్రగాయాలతో పడి ఉన్న రైతును కళ్యాణదుర్గం ప్రభుత్వం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యంలో మృతి చెందినట్లు తెలియజేశారు.

## గడపగడపకు సంక్షేమం



సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌సి

**హిందూపురం, నవంబర్ 24 ప్రభాత వార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తోం దని ఎంఎల్‌సి మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. గురువారం పట్టణంలోని 6వవార్డు ధరం పురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించా రు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ ఆయా వార్డుల్లో సమస్యలను సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్ పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు, కోఅప్షన్‌మెంబర్ రహమత్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులకు నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హిందూపురం ప్రభుత్వా సుపత్రి లోని టిబి యూనిట్ లో ఎంపిహెచ్ఎస్‌లు నాగమణి, రమణమ్మలు ఇద్దరు రోగులను దత్తత తీసుకుని ఆరు నెలల పాటు ప్రతినెలా వారికి నిత్యావసరాలు పంపిణీచేయ డం జరుగుతుందన్నారు. స్వచ్ఛందంగా ఎవరైనా రోగులను దత్తత తీసుకుని సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, గౌస్‌పీరా, పాల్గొన్నారు.

## మొరంపల్లిలో చినుకుపడితే జారిపడాల్సిందే



రహదారిపై నీరు పారుతున్న దృశ్యం

**చిలమత్తూరు, నవంబర్ 24 ప్రభా తవార్త :** మండలం లోని మొరంపల్లి గ్రామంలో డ్రైనేజి, సిసి రోడ్లు లేకపోవడంతో చినుకుపడితే చిత్తడి గా మారుతోం ది. దీంతో గ్రామ స్తులు వ్యాధుల బారినపడుతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్న వల్ల రోడ్డంతా బురద, గుంతలమయంగా మారిందన్నారు. రహదారి శుభ్రత లేని కారణంగా సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల బారినపడుతున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజిలు ఏర్పాటు చేసి సిసి రోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న రమణారెడ్డి

**పరిగి, నవంబర్ 24 ప్రభాతవార్త :** రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతుభరోసా కేంద్రంలో సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పిహెచ్‌పి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యాశాఖ నుండి రైతులకు అందే పథకాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని రైతు సమస్యలపై పలువురు ఆయనకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సమావేశంలో ఎడిఎ అల్తాఫ్, ఎఒ విజయభారతి, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎంపిక



నూతనంగా ఎంపికైన ఎస్ఎఫ్ఐ కమిటీ

**లేపాక్షి, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలో వున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నూతన ఎస్ఎఫ్ఐ కమిటీని ఎంపిక చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి హాజరయ్యారు. ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో సమావేశమై 19 మందితో నూతన ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులునిగా ఆది, కార్యదర్శిగా అబ్రార్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, అనిల్‌కుమార్, పవన్, సతీష్, దాదాపీర్, సహాయ కార్యదర్శులుగా నాగేంద్రబాబు, గోవర్ధన్, కిరణ్, ముబారక్, ఆసిఫ్, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అశ్వత్థనారాయణ, జయకృష్ణ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా తక్షణ ఆర్థిక సాయం అందచేత



వైఎస్ఆర్ బీమా అందచేస్తున్న సర్పంచు నందిని

**లేపాక్షి, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని చోళసముద్రం పంచాయతీ నాగానపల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం దేవమ్మ అనే మహిళ పాముకాటు కు గురై మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న ఎంపిపి వెంకటరత్నమ్మ, వైసిపి పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామిలు స్పందించి వైఎస్ఆర్ బీమా పథకం కింద ఆమె భర్తకు తక్షణ ఆర్థిక సాయం కింద 10 వేల రూపాయలను సర్పంచు నదిని చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచు నందిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కారణంగా రైతులు వివిధ వర్గాల వారు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారన్నారు. మృతురాలి కుటుంబానికి జగనన్న వైఎస్ఆర్ బీమా పథకం వర్తించడంతో తక్షణ సాయం కింద 10 వేల రూపాయలను అందచేయడం జరిగిందన్నారు. మిగిలిన బీమా మొత్తాన్ని బాధిత కుటుంబసభ్యులు ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

### -ప్రజాసంఘాల నాయకుల పిలుపు



క్రీడామైదానంలో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

**కళ్యాణదుర్గం - ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం అమోదించబడిన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుని రాజ్యాంగ ప్రాముఖ్యతను చాటిచెబుదామని, రాజ్యాంగం నిర్దేశించిన మార్గంలో పాలకులు పాలించేలా ప్రజల్లో కూడా అవగాహన కల్పిద్దామని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక కరణం చిక్కప్ప క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్-26వ తేదిన అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అమోదించారని, ఈ సందర్భంగా పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డా॥ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, రాజ్యాంగ పీఠికను చదివి వినిపించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్‌కుమార్, సమాఖ్య ఉపాధ్యక్షులు రాజశేఖర్‌చౌదరి, జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, ప్రిన్సిపాల్ మల్లికార్జున, విశ్రాంత ఉద్యోగులు భగవాన్‌దాస్, రాజు, పురుషోత్తం, శేఖర్, బిఎస్ఎన్ఎల్ ఎస్‌డిఇ నారాయణ, ఓబుళరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ కమిటి ఎంపిక



ఎంపికైన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**రాయదుర్గంటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఉరవకొండ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బిటిపి రవి ల ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ నందు గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాయదుర్గం తాలుకా కమిటిని ఎంపిక చేశారు. రాయదుర్గం తాలుకా అధ్యక్షుడిగా గుమ్మగట్ట కెయం. రాజు, ఉపాధ్యక్షులుగా కందేపల్లి ఎర్రిస్వామి, జనరల్ సెక్రటరి హెచ్‌మారెప్ప, కెపిరెడ్డి, రామాంజిని, ట్రెజరర్‌గా వన్నూరు స్వామి, బిటిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి.మహేష్. బి.ఆంజినేయ హెచ్ మల్లికార్జున హెచ్ మహేష్, హెచ్. మోసే బి. రామాంజినేయ ఉలిగప్ప, రాయదుర్గం పట్టణ అధ్యక్షులుగా ఆందరాజులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయులకు అభ్యసనాభివృద్ధిపై శిక్షణా తరగతులు

**లేపాక్షి, నవంబర్ 24 ప్రభాతవార్త :** మండలంలోని గణితం, సైన్స్, సాంఘికశాస్త్రం, తెలుగు, ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు అభ్యసనాభివృద్ధిపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఎంఇఒ నాగరాజు తెలిపారు. ఈ నెల 25 నుండి 6,7,8 తరగతులకు గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు ఏపి గురుకుల పాఠశాలలో అభ్యసనాభివృద్ధి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 26న 6,7,8 తరగతులకు తెలుగు, ఆంగ్లం బోధించు ఉపాధ్యాయులకు గురుకుల పాఠశాలలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 నుండి శిక్షణా కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. శిక్షణకు హాజరయ్యే ఉపాధ్యాయులు భోజన ఏర్పాట్లు వారే చేసుకోవాలని ఎంఇఒ సూచించారు.

## అన్నదాన సత్ర నిర్మాణానికి రూ.50. వేలు విరాళం



విరాళం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, నవంబర్ 24 ప్రభాతవార్త :** పర్యాటక కేంద్రమైన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయం సమీపంలో నిర్మిస్తున్న అన్నదాన సత్రం నిర్మాణానికి లేపాక్షి వెంకటనారాయణప్ప కుమారుడు రామనాథ ఆయన భార్య లేట్ రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు అరవింద్ గురువారం అన్నదాన భవనం నిర్మాణానికి 50 వేల రూపాయల చెక్‌ను కమిటీ సభ్యులకు అందచేశారు. అదేవిధంగా గతంలో కూడా ఆయన 12,500 రూపాయను అన్నదాన భవన నిర్మాణానికి అందించారని కమిటీ సభ్యులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలం దేవస్థానమునకు ప్రత్యేక బస్సుసర్వీసులను వినియోగించుకోండి

### -ఆర్‌టిసి జిల్లా ప్రజారవాణ అధికారి టి.మధుసూధన్



సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్‌టిసి జిల్లా ప్రజారవాణ అధికారి టి.మధుసూధన్

**పుట్టపర్తిరూరల్, నవంబర్ 24, ప్రభాత వార్త :** శ్రీసత్యసాయి జిల్లా నుండి శైవ క్షేత్రమైన తిరువన్నమలై అరుణాచలం దేవ స్థానమునకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ప్రజారవాణ అధికారి టి.మధుసూధన్ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఆయన తెలియజేస్తూ కార్తీక మాసం సందర్భంగా శ్రీసత్యసాయిజిల్లాలోని పుట్టపర్తి, హిందూపురం, కదిరి, ధర్మవరండిపోల నుండి శైవ క్షేత్రాలైన అరుణాచలము, శ్రీశైలం, మహానంది, యాగంటి దేవస్థానాలకు 75ప్రత్యేక బస్సు సర్వీసులు పంపడం జరిగిందని, అందుకు గాను శ్రీసత్యసాయి జిల్లా ఆర్‌టిసి సంస్థకు 25 లక్షల ఆదాయం లభించినందుకు బస్సులలో ప్రయాణించిన తిరువన్నమలై, త్రిలింగదర్శనం, శ్రీశైలం దర్శించుకున్న భక్తాదులకు విశేషంగా ఆదరించిన ప్రయాణికులకు ఆయన హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు. కాగా, కార్తీక మాసంలో పౌర్ణమి రోజున చంద్రగ్రహణం కారణంగా జ్యోతి దర్శనం దేవస్థానం వారు ఏర్పాటు చేయలేకపోయారని, వచ్చేనెల డిసెంబర్ 7 తేదిన పౌర్ణమిని పురస్కరించుకొని గిరిప్రదక్షిణ మరియు జ్యోతిదర్శనం తిరువన్నమలై అరుణచలం దేవస్థానంవారు ఏర్పాటుచేస్తున్నట్లు తెలియజేసినందున ఎపిఎస్ఆర్‌సిటి వారు డిసెంబర్ 06వ తేదిన శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి, ధర్మవరం, హిందూపురం, కదిరి, పెనుకొండ, మడకశిర డిపోల నుండి శైవక్షేత్రాలైనఅరుణాచలం దేవస్థానమునకు నడపడం జరుగుతందన్నారు. ఈమేరకు గురువారం తన కార్యాలయములో అధికారులతో సమీక్ష నిర్వహించి ఈఅవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రత్యేక బస్సులకు టికెట్లు పొందుటకు సమీప బస్సు స్టేషన్ నందు గల ఓఆర్ఎస్ కౌంటర్ నందు ఎటిబి ఏజెంట్ వద్దగాని, టికెట్స్ పొందవచ్చును మరియు వెబ్‌సైట్ నందు మొబైల్ ద్వారా సంబంధిత డిపో పేరు మరియు తిరువన్నమలై అని టైప్ చేసి టికెట్లు పొందవచ్చన్నారు.

## ఈ నెల 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరపండి

**కొత్తచెరువు, నవంబర్ 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పథక సంచాలకులు సమగ్రశిక్ష, అమరావతి ఆదేశానుసారం శ్రీసత్యసాయి జిల్లాలోని ఉపవిద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, అన్ని యాజమాన్యముల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 26వ తేదిన "భారత రాజ్యాంగ దినోత్సవం"ను జరపాలని శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారిణి యు.మీనాక్షమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం ఉదయం 11:00 గంటలకు విధిగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆమె ఆదేశించారు.

